


## లోక్‌సభ ఎన్నికలకు 18 నుంచి నామినేషన్లు

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 16 ఏప్రిల్, 2024 | పేజీలు : 5

# పట్టణంలోని వార్డుల అభివృద్ధికి కృషి : మంత్రి



**ప్రజాపక్షం /నల్లగొండ :** నల్లగొండ పట్టణంలోని అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని 25వ వార్డు అసత్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నివాసంలో జరిగిన ఫంక్షన్‌కు మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ కాలనీకి చెందిన ప్రజలు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు పూర్తయిన వెంటనే నల్లగొండ పట్టణంలో మిగిలిపోయిన కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేసి అన్ని కాలనీలకు సిసి రోడ్లు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా స్థలం ఉండి ఇల్లు లేని వారందరికీ రూ 5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. నల్లగొండ పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఏ సమస్యలు ఉన్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మంత్రి వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఎసిబికి చిక్కిన నల్లగొండ డ్రగ్ ఇన్‌స్పెక్టర్



**ప్రజాపక్షం /నల్లగొండ ప్రతినిధి :** ఫార్మసి లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న ట్రస్టు నుంచి లంచం తీసుకుంటూ నల్లగొండ డ్రగ్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ రెడ్ హ్యాండెడ్‌గా ఏసిబి అధికారులకు పట్టుబడ్డాడు. ఏసిబి అధికారులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో నూకల వెంకట్ రెడ్డి చారిటబుల్ ట్రస్టును స్థాపించి పేదలకు ట్రస్టు ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ముందుకొచ్చారు. అయితే ట్రస్టు ఆసుపత్రికి అనుమతి పొందిన అనంతరం ఆసుపత్రిలో మెడికల్ షాప్ అనుమతి కోసం ట్రస్టు నిర్వాహకులు ఆన్‌లైన్‌లో అన్ని డాక్యుమెంట్లను అప్లోడ్ చేసి దరఖాస్తు చేసుకున్నారు. పరిశీలించిన డ్రగ్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ డ్యాక్యుమెంట్లు సరిగా లేదని ఉన్నతాధికారులు కూడా చెక్ చేస్తారని ట్రస్టు నిర్వాహకుడి వద్ద మేనేజర్ గా పని చేస్తున్న చిట్టెపు సైదిరెడ్డిని తన కార్యాలయానికి పిలిపించి రూ. 18,000 లంచం డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ట్రస్టు నిర్వాహకులు వెంకట్ రెడ్డికి సైదిరెడ్డి తెలియజేయడంతో ఆయన ఏసిబిని ఆశ్రయించమని సలహా ఇవ్వడంతో చిట్టెపు సైదిరెడ్డి ఏసిబి డిఎస్‌పి, సిఐలను కలిసి విషయాన్ని వివరించారు. వెంటనే ఏసిబి అధికారుల సలహాతో నల్లగొండలోని తన కార్యాలయంలో డ్రగ్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్‌కు రూ.18 వేలను చిట్టెపు సైదిరెడ్డి ఇస్తుండగా డ్రగ్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ ను ఏసిబి డిఎస్‌పి జగదీష్ చందర్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్‌పి జగదీష్ చందర్ మాట్లాడుతూ డ్రగ్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ ఫార్మసీ లైసెన్స్ కోసం చిట్టెపు సైదిరెడ్డి వద్ద రూ.18వేలు లంచం తీసుకుంటుండగా తన కార్యాలయంలోనే ఏసిబి డిప్యూటీ డైరెక్టర్ నరేందర్, సిఐలు వెంకట్ రావు , రామారావు సంయుక్త ఆపరేషన్లో అదుపులోకి తీసుకున్నామన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ సోమ శేఖర్ ను కస్టడిలోకి తీసుకుని రిమాండ్ కు తరలిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ప్రజల నుంచి లంచం డిమాండ్ చేస్తే ఏసిబి టోల్ ఫ్రీ నెంబర్ 1064 నెంబర్‌కు సమాచారం అందించి అవినీతి రహిత సమాజం కోసం పని చేయాలన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు జూన్ 5 లోపు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్**



**ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్ :** జిల్లాలో 584 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను జూన్ 5వ తేదీ కల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ తెలిపారు.సోమవారం మండలంలోని భాషానాయక్ తండా గ్రామంలో గల ( ఎంపిపిఎస్) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో గుర్తించబడిన 584 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు చదువుకోవాలని ఉద్దేశంతో వసతుల కల్పన కోసం త్రాగునీరు, విద్యుత్, మైనర్ బాలికల టాయిలెట్స్ సుందరీకరణ పనులు నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేసిన పాఠశాలల్లో సంబంధిత కమిటీ సభ్యులతో కలసి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అమ్మ ఆదర్శ పాఠశాలలో 576 పాఠశాలల్లో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే 555 పాఠశాలల కమిటీలు బ్యాంకు ఖాతాలను ప్రారంభించారని,అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రైమరీ అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ( పిఏసిఎస్) వారు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైతులు కొరకు వేసిన చలవ పందిళ్లను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. తేమ శాతం యంత్రం ద్వారా రైతులు తెచ్చిన ధాన్యాన్ని దానిలో పరిశీలించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినప్పుడు ధాన్యాన్ని మంచిగా ఆరబెట్టుకుని రావాలని సూచించారు.ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులు ఐరిష్ వలన చాలా ఇబ్బందులకు గురవుతున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. దీని నుండి మినహాయింపు కోరవాల్సిందిగా ప్రభుత్వానికి తెలుపలసిందిగా ఈ సందర్భంగా వారు కోరారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు రవాణా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు

**ఎస్‌పి చందనా దీప్తి**



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల దాఖల ప్రక్రియ ఈ నెల 18 నుంచి ప్రారభం కానున్నాయని, రాజకీయ పార్టీ నాయకులు నామినేషన్ దాఖల సమయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం నడుచుకోవాలని జిల్లా ఎస్పి చందనా దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థి ఊరేగింపుతో నామినేషన్ దాఖల సమయంలో ట్రాఫిక్‌ను నియంత్రించడానికి శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన ఏర్పాట్లను చేయడానికి పోలీసు అధికారులకు ముందుగా తెలియజేయాలి. అభ్యర్థి ఊరేగింపు ర్యాలీ నామినేషన్ దాఖలు చేయడానికి రిటర్నింగ్ కార్యాలయం నుండి 100 మీటర్ల దూరం వరకు మాత్రమే అనుమతి ఉంటుంది అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి రావడానికి వాహనాల గరిష్ట సంఖ్య 3 కి మాత్రమే పరిమితం చేయబడింది రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి ప్రవేశించడానికి ముందుగానే నామినేషన్ పత్రాలు నింపుకొని అభ్యర్థితో సహా 5 గురికీ మాత్రమే ప్రవేశం ఉంటుందని పేర్కొన్నారు.అభ్యర్థి వాహనాలకి రిటర్నింగ్ అధికారి నుండి ముందస్తు అనుమతి పొందాలి,ఒక అభ్యర్థి పర్మిట్ తీసుకున్న వాహనం మరొక అభ్యర్థి ఉపయోగించరాదు. పై నిబంధనలను ఉల్లంఘిస్తే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం సెక్షన్ 188 ఐపిసి,ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 129 ప్రకారం కేసులు నమోదు చేయబడతాయి అని హెచ్చరించారు.

## బిజెపి ఎన్నికల మేనిఫెస్టో అబద్ధాల పుట్ట

**ధూళిపాళ ధనుంజయనాయుడు**



## అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** మున్సిపాలిటి పరిధిలోని తిలక్‌నగర్ అంబేద్కర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పండ్లు, బ్రెడ్లను అసోసియేషన్ అధ్యక్షుడు కోలపూడి యోహాన్,పలువురు పెద్దలు సోమవారం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అసోసియేషన్ తరపున స్వచ్ఛంధంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని,అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ ఇట్టిమళ్ల రేణుక, కోలపూడి దయాకర్, కోలపూడి కళ్యాణ్, మామిడి ఇమ్మాన్యుయేల్,కుడితొట్టి ఇర్మియ,కోలపూడి ఏసురత్నం,కోలపూడి డేవిడ్,ఆకుల రాము, మామిడి అశోక్,మామిడి బెంజిమెన్,కోలపూడి జాన్‌వెస్లీ,మామిడి రాజేష్,కోలపూడి ఇసాక్,దగ్గుపాటి పేతురు,మామిడి ఇస్రాయేల్ ,కుడితొట్టి అబ్రహం, పాల్గొన్నారు.

## ధ్వజస్తంభానికి వైభవంగా గ్రామోత్సవం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** పట్టణంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో ప్రతిష్ఠించే ధ్వజస్తంభానికి సోమవారం అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ సమీపంలో దాతల సహకారంతో సుమారు రూ.2కోట్లతో నిర్మించిన కోదాండ రామాలయంలో ఈ నెల 19,20,21 తేదీలలో ఆలయ విగ్రహా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్‌లోని పైడిపల్లిలో తయారు చేయించిన రాతిశిలా ధ్వజస్తంభాన్ని పట్టణానికి తీసుకరాగా ఘనస్వాగతం పలికారు. పట్టణంలోని ప్రధాన వీధులలో మేళతాళాలతో, జై శ్రీరామ్ నినాదాలతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక పార్టీలను ఓడించండి



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించే బిజెపి, కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలను పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి కోరారు. సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ చౌటుప్పల్ మండలంలోని మందోల్లగూడెం, తూర్పుగూడెం, సింగరాయ చెరువు గ్రామాల్లో సోమవారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, మండల కమిటీ సభ్యులు కొండే శ్రీశైలం, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి ఇట్టబోయిన శేఖర్, బుచ్చిరెడ్డి, బోరెం సుందర్ రెడ్డి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన తప్పనిసరి



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** అగ్నిప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా అవగాహన ఉండాలని చౌటుప్పల్ ఫైర్ స్టేషన్ ఇన్చార్జి ఆఫీసర్ ఆర్.అనిల్ కుమార్ పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ప్రజలకు అవగాహన కల్పించారు.అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడ అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది జితేంద్ర కుమార్, ప్రసాద్, పాండు, భాగ్య నాయక్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ళలో వేగం పెంచాలి



**ప్రజాపక్షం/నల్లగొండ :** యాసంగి ధాన్యం సేకరణ విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ అన్నారు. సోమవారం తన చాంబర్లో రైస్ మిల్లర్లు, పౌరసరఫరాలు మార్కెటింగ్ తదితర అందిత శాఖల అధికారులతో యాసంగి ధాన్యం సేకరణపై సమీక్షించారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం మొత్తం వివరాలను సమీక్షించడమే కాకుండా, ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత రైతు ఖాతాలో తక్షణమే డబ్బులు జమ అయ్యే ప్రాసెస్‌కు సంబంధించి అన్ని స్థాయిల్లో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ జాప్యం లేకుండా ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. మిల్లర్లు ప్రభుత్వం సూచించిన విధంగా జాప్యం లేకుండా సీఎంఆర్ ధాన్యాన్ని ఇవ్వాలన్నారు. ట్రక్ షీట్ తో పాటు, ఎఫ్ఏ క్యూ రిపోర్టు కచ్చితంగా ఉండేలా ఏఈఓలు చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ట్రక్ షీట్ తెప్పించుకొని సాధ్యమైనంత త్వరగా ట్యాబ్‌లో అప్లోడ్ చేయాలని ఈ విషయంలో ఎవరు ఆలస్యం చేయొద్దన్నారు. తాలు విషయంలో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ధాన్యం రవాణాకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిల్లర్లు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,తక్కువ ధరకు కొనుగోలు చేసినట్లు దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉండాలని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా నీడ, త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద టార్పాలిన్లను రెడీగా ఉంచాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ ఏడి శ్రీకాంత్, సివిల్ సప్లై డిఎం నాగేశ్వరరావు, డీసివో, కిరణ్ కుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మేనిఫెస్టోలో బిసిల ఊసెక్కడ



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** బీజేపీ ప్రకటించిన ఎన్నికల మానిఫెస్టోలో బీసీల ఊసే లేకపోవడం బాధాకరమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విచారం వ్యక్తం చేశారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో సగానికి పైగా బీసీలున్నారని, స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు బలహీనవర్గాల వారు తీవ్ర అన్యాయానికి గురవుతూనే ఉన్నారని అన్నారు. బలహీనవర్గాల చిరకాల ఆకాంక్ష అయిన బీసీ రిజర్వేషన్ల పెంపు, కులగణన వంటి బీసీల అభివృద్ధికి సంబంధించిన అంశాలేమి లేకపోవడం బీసీలకు తీరని అన్యాయమేనన్నారు.

## సురేందర్‌రెడ్డి మృతి కాంగ్రెస్‌కి తీరని లోటు : మంత్రి కోమటిరెడ్డి



**ప్రజాపక్షం/నిడమనూరు :** మారుపాక మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మేరెడ్డి సురేందర్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం మృతి చెందిన సురేందర్ రెడ్డి అంత్యక్రియలు సోమవారం ఆయన స్వస్థలం నిడమనూరు మండలం మారుపాకలో నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి భౌతిక కాయంపై పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి కుమారులు మాజీ ఎంపిటిసి మేరెడ్డి వెంకటరెడ్డి, మహేందర్ రెడ్డి, సుజయ్ కుమార్ రెడ్డిలను పరామర్శించారు. మాజీ సిఎల్పీ నాయకుడు కుందూరు జానారెడ్డి సురేందర్ రెడ్డి మృతదేహం పై కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి నివాళులర్పించారు. అదేవిధంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యుడు నల్లమోతు భాస్కరరావు, మాజీ ఆప్కాబ్ చైర్మన్ ఎడవల్లి విజయేందర్ రెడ్డి సురేందర్ రెడ్డి హృదయం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన అంత్యక్రియల్లో నిడమనూరు జడ్పిటిసి నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి , వైస్ ఎంపిపి బైరెడ్డి వెంకటరెడ్డి మాజీ ఎంపిపి అంకతి వెంకటరమణ, జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట రాహుల్ , పసుపులేటి సైదయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి వల్లభ రెడ్డి, విక్రమ్ రెడ్డి, నిడమనూరు సింగిల్ విండో వైస్ చైర్మన్ సురుగురు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, టిపిసిసి డెలిగేట్ సభ్యుడు ముంగి శివమారయ్య, మారుపాక ఎంపిటిసి సురుగురు చంద్రశేఖర్, జీవన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అన్ని వసతలు కల్పించాలి

**ప్రజాపక్షం/యాదాద్రి :** పరీక్షలకు సంబంధించి వసతిగృహాల విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే సంక్షేమ అధికారులకు సూచించారు. సోమవారం కాన్ఫరెన్స్ హాలులో సంక్షేమ, గురుకుల వసతి గృహాల అధికారులతో ఆయన సమావేశమై పరీక్షలకు సంబంధించి విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని, మంచి భోజన వసతి ఏర్పాట్లు చేయాలని, అదనపు తరగతుల బోధన ఉండాలని, పరీక్షలకు వెళ్లే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని, వేసవి దృష్ట్యా ఎండమేడిమి తట్టుకునేలా విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఏ చిన్న సమస్య కూడా రాకుండా ప్రిన్సిపల్స్, వార్డెన్స్ పరిశీలించేలా సంక్షేమ శాఖల జిల్లా అధికారులు తరచూ హాస్టళ్లను సందర్శించి సూక్ష్మ స్థాయి పరిశీలన చేయాలని ఆదేశించారు.

## 'భూతం'కు ఉగాది స్వర్ణనంది పురస్కార అవార్డు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఆదర్శ కళానిలయం ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షుడు చేరాల ప్రకాష్ లలిత దంపతుల నిర్వహణలో హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ భవనంలో గల డాక్టర్ దేవులపల్లి రామానుజారావు కళామందిరంలో ఆదివారం రాత్రి నిర్వహించిన ఉగాది స్వర్ణనంది పురస్కారాలు ఘనంగా నిర్వహించారు. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా వివిధ రంగాలలో విశేష కృషిచేసిన వ్యక్తులను గుర్తించి ఈ పురస్కారాలను అందజేశారు. అందులో ప్రముఖ కవి, రచయిత భూతం ముత్యాలు సూరీడు షార్ట్ మూవీ కి రాసిన పాట కు ఉగాది స్వర్ణ నందిపురస్కారం ఇవ్వడం జరిగింది. పురస్కారాన్ని సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటులు మా ఈసీ సభ్యులు మాణిక్, ప్రముఖ సినిమా టీవీ నటులు రాజేందర్, విజయ భాస్కర్, ఆంధ్రప్రదేశ్ అమరావతి అసెంబ్లీ ఓ ఎస్ డి డాక్టర్ ఎం ప్రభాకర్ , కొత్త కనకరత్నమాల తదితరులు హాజరయ్యారు.

## అణగారిన జీవితాలకు అక్షరధారులు అంబేద్కర్, పూలే



**ప్రజాపక్షం/ రామన్నపేట:** అణగారిన జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయులు జ్యోతిరావుపూలే, అంబేద్కర్ అని తెలంగాణ సాహితీ హైద్రాబాద్ నగర అధ్యక్షులు, కవి, ఏబూషి నరసింహా అన్నారు. మునిపంపుల గ్రామంలో భగత్‌సింగ్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే, అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన సెమినార్‌కు ఆయన ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. అంటరానితనం, అసమానతలు రూపుమాపడం కోసం తమ జీవితాలను త్యాగం చేసి వారు చరిత్రలో నిలిచారన్నారు. చదువు అందరిక హక్కు అని కింది వర్ణాలకు చదువును అందించి చైతన్యవంతమైన సమాజాన్ని నిర్మించారన్నారు. భూమి పంచాలని, పరిశ్రమలు జాతీయం చేయాలని, అందరికి సమాన హక్కులు కల్పించాలని పోరాడారన్నారు. నేటి యువత పూలే, అంబేద్కర్ మార్గాన్ని అనుసరించి నయా ఆదిపత్యాన్ని రూపుమాపేందుకు కంకణబద్ధులు కావాలన్నారు. కార్యక్రమంలో భగత్‌సింగ్ విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు బొడ్డుపల్లి వెంకటేశం, గంటెపాక శివకుమార్, తొలుపునూరి చంద్రశేఖర్, గాదె శోభారాణి, యాదాసు దుర్గయ్య, జంపాల ఆండాలు, నోముల రమేష్, బూడిద భిక్షం, మేడి బాషయ్య, గంటెపాక శ్రీధర్, జంపాల దినేష్, బత్తిని సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలి

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్ :** శ్రీరాముని దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనరసయ్య తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్‌లో గల శ్రీ వేదాంత భజన మందిరంలో జరుగుతున్న శ్రీ సీతారామచంద్రస్వామి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ పంచ సూక్త సహిత మూలమంత్ర మహా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని స్వామి సన్నిధితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వేదాంత భజన మందిరంలో గత 75 సంవత్సరాలుగా శ్రీరామనవమి ఉత్సవములు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపట్టి ప్రజల మన్ననలు పొందుతుందని కొనియాడారు. కార్యక్రమంలో మందిర అధ్యక్ష, కార్యదర్శులు రాచర్ల వెంకటేశ్వరరావు, నకరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మొరిశెట్టి శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కక్కిరేణి చంద్రశేఖర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మీలా వంశీ, ఆర్యవైశ్య సంఘం నాయకులు సూర్యాపేట తాలూకా సంఘం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పోతుగంటి నరసింహారావు, చల్లా అశ్వినికుమార్,గజ్జల జనార్ధన్, జక్కుల గిరికుమార్,యామా శ్రీనివాసులు, వాసా కృష్ణ,సోమా సుమన్, షీలా శంకర్, మందిర అర్చకులు ధరూరీ, సింగరాచార్యులు, రాఘవచార్యులు,రాచర్ల ప్రేమలత, నకరకంటి హైమావతి, సోమా శోభ, కొత్తూరు స్వామి పాల్గొన్నారు.

## స్వర్ణనంది పురస్కారం అందుకున్న మాలతి నరసింహా గౌడ్



ప్రజాపక్షం/భువనగిరిరూరల్ : ఆదర్శ కళానిలయం వ్యవస్థాపక అధ్యక్షుడు చేరాల ప్రకాష్ లలిత దంపతుల ఆధ్వర్యంలో హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ భవనంలో గల డాక్టర్ దేవులపల్లి రామానుజారావు కళామందిరంలో ఆదివారం రాత్రి ఉగాది స్వర్ణనంది పురస్కారాలు ఘనంగా అందజేశారు. ఈ పురస్కారాల్లో ఉత్తమ సేవలందించిన యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బసవపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మచ్చ మాలతి నరసింహా గౌడ్ చేసిన పలు సేవా కార్యక్రమాలను గుర్తించి స్వర్ణనంది పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ, ప్రముఖ సినీ నటులు మా ఈసీ సభ్యులు మాణిక్, ప్రముఖ సినిమా టీవీ నటులు రాజేందర్, విజయ భాస్కర్, ఆంధ్రప్రదేశ్ అమరావతి అసెంబ్లీ ఓ ఎస్ డి డాక్టర్ ఎం ప్రభాకర్ సోషల్ మీడియా ఇన్ఫ్లూన్సర్స్ వెంకటేష్ కళ్యాణి, శ్రీకాంత్ సంధ్య, శ్రీనివాస్ రమణమ్మ దంపతులు, డాక్టర్ భవాని భరద్వాజ్, కొత్త కనకరత్నమాల ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ మచ్చ మాలతి నరసింహా గౌడ్ దంపతులను శాలువాతో సన్మానించి స్వర్ణ నంది పురస్కారాన్ని అందజేసి ప్రశంసించారు.

## ఉద్యమాలే ఊపిరిగా జీవిస్తున్న జహంగీర్

ప్రజాపక్షం/ఆలేరు : ప్రజా సమస్యలపై ఆందోళనలు, ధర్నాలు నిర్వహించి ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోయి అట్టి సమస్యల పరిష్కారం అయ్యే విధంగా పోరాటాలు చేసిన చరిత్ర జాంగిర్‌కి ఉందని సిపిఎం మండల కార్యదర్శి దుపట వెంకటేష్ అన్నారు. సోమవారం ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో ఇంటింటికి సిపిఎం ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి యాదగిరి సత్తయ్య, సుధాకర్, ఐలయ్య, కరుణాకర్, నరసయ్య, మాధవి, కవిత, మల్లమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఆర్‌డిఓ



ప్రజాపక్షం/నార్కట్ పల్లి : మండలం పరిధిలోని ఎల్లారెడ్డిగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జిల్లా రాజస్వమండల అధికారి ఎన్ రవి పరిశీలించారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రంలో కల్పించిన సదుపాయాలు, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి తగు సూచనలు చేశారు. రైతులతో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయబ్ తహసిల్దార్ అజమ్ ఖాన్, ఆర్ ఐ తరుణ్,ఏఈఓ విజయలక్ష్మి , సీఈవో వెంకటయ్య , రైతులు తదితరులు పాల్గొన్నారు.

### నామినేషన్ల స్వీకరణ, హెల్ప్‌డెస్క్ సేవల పట్ల
# స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి



ప్రజాపక్షం/యాదాద్రి : నామినేషన్ల స్వీకరణ, హెల్ప్ డెస్క్ సేవల పట్ల స్పష్టమైన అవగాహన కలిగి వుండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నామినేషన్లు, ఎన్ కోర్, హెల్ప్ డెస్క్ టీముల అధికారులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నామినేషన్స్ ప్రక్రియలో పరిశీలన, తిరస్కరణ ముఖ్యమైన అంశాలైనందున సరైన అవగాహన పొందాలని, పోటీ చేసే వ్యక్తి భారతదేశ పౌరుడు అయి వుండాలని, నామినేషన్ల స్క్రూటినీ తేదీ వరకు 25 సంవత్సరాల వయస్సు నిండి వుండాలని, ఎలాంటి నేరచరిత్ర ఉండకూడదని, దివాళా తీయడం, గత ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నికల ఖర్చును సమర్పించని వారు అనర్హులని అన్నారు. నామినేషన్స్ ప్రక్రియ 6 పార్టులుగా ఉంటుందని, మొదటి పార్టులో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ, స్థానిక పార్లమెంట్ నియోజకవర్గ ఓటరు అయిన ఒక్క ప్రపోజర్ సంబంధించినదని, రెండవ పార్టులో ఇండిపెండెంట్, రిజిష్టర్డ్ పార్టీ సంబంధించి పది మంది ప్రపోజర్స్ సంబంధించినదని, మూడవ పార్టు గుర్తులు కేటాయింపు వివరాలకు సంబంధించినదని, నాలుగవ పార్టు నామినేషన్ తేదీ, సమయం వివరాలకు సంబంధించినదని, ఐదవ పార్టు రిటర్నింగ్ అధికారి చేత ఆమోదం, తిరస్కరణ సంబంధించినదని, ఆరవ పార్టు రశీదు సంబంధించినదని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ఎన్ కోర్ ద్వారా ఆన్లైన్ నమోదు చేయాలని, నామినేషన్ల ప్రారంభం నుండి ప్రతి వివరాలు నమోదు చేయాలని తెలిపారు. హెల్ప్ డెస్క్ ద్వారా అభ్యర్థులకు నామినేషన్లు, డిపాజిట్లు, ప్రపోజర్స్, గుర్తుల కేటాయింపు, ఫామ్ 26 సంబంధించిన విషయాలు, నోటరీ విషయాలపై సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. హెల్ప్ డెస్క్ లో 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన ఓటరు జాబితాలతో ఉండాలని, అభ్యర్థుల ప్రమాణంపై, చెక్ లిస్ట్ ప్రకారం నామినేషన్ల ప్రక్రియపై పూర్తి అవగాహన పొందాలని సూచిస్తూ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ వేసే వారు జనరల్ కేటగిరీలో 25 వేలు, ఎస్.సి., ఎస్.టి. కేటగిరీలో 12 వేల 500 డిపాజిట్ చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్ కె.నర్సిరెడ్డి, ఆర్.హరినాథ రెడ్డి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, భువనగిరి ఆర్.డి.ఓ. అమరేందర్, తహశీలుదార్లు, డిప్యూటీ తహశీలుదార్లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులను గెలిపించాలి



ప్రజాపక్షం/చండూరు : అను నిత్యం ప్రజల మధ్యే ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేసే కమ్యూనిస్టు పార్టీలను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ గెలుపు కోరుతూ సోమవారం చండూరు మున్సిపల్ పట్టణం, శిర్దపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ జహంగీర్ గత 35 సంవత్సరాలుగా ఈ పార్టీలో నిర్విరామంగా పని చేస్తూ అనునిత్యం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తున్నారని అన్నారు. చట్టసభల్లో వామపక్ష అభ్యర్థులు లేకపోతే రాజ్యాంగానికే ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. ప్రజా సమస్యలపై గళమెత్తి ప్రశ్నించే గొంతుక జహంగీర్‌ను పార్లమెంట్‌కు పంపాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం,మండల పార్టీ సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ్యగౌడ్, చిట్టిమల్ల లింగయ్య, ఈరటి వెంకన్న, నారపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు



ప్రజాపక్షం/కోదాడ : నీటి ఎద్దడి నివారణకు గ్రామాల్లో గ్రామస్థాయి అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేపట్టాలని ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ ఏఈలతో, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లో మరమ్మత్తులకు గురైన బోర్లు వెంటే బాగు చేయించాలన్నారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీళ్లను సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపివో పాండురంగారావు పాల్గొన్నారు.

## సిఎంఆర్ బియ్యం నెలాఖరుకు చెల్లించాలి



ప్రజాపక్షం/కోదాడ : మిల్లర్లు ప్రభుత్వానికి చెల్లించే సిఎంఆర్ బియ్యం ఈనెలాఖరుకు చెల్లించాలని ఆర్డీవో సిహెచ్ సూర్యనారాయణ తెలిపారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని ధనలక్ష్మీ ,వసుంధర రైస్‌మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిఎంఆర్ చెల్లింపు వివరాలను దర్యాప్తు చేశారు.మిల్లుల్లో ఉన్న ధాన్యం నిల్వలను పరిశీలించారు. ఎప్పటికప్పుడు గోదాములకు ధాన్యం తరలించాలని సూచించారు. కలెక్టర్ వెంకట్రావు ఆదేశాల మేరకు మిల్లుల్లో తనిఖీలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాపక్షం/కోదాడ : స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో నయానగర్,భవానినగర్‌లలో 11కెవి లైన్‌ల మరమ్మత్తులు, చెట్లకొమ్మల తొలగింపు కారణంగా మంగళవారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావునా వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని కోరారు. మరమ్మతుల అనంతరం విద్యుత్ సరఫరా చేయనున్నట్లు తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలను అరికట్టాలి



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : ధాన్యం కొనుగోళ్ళలో అవకతవకలను అరికట్టి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మర్రి నర్సింహ రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంత్ కొండిబా జెండగేకు వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎట్టకేలకు క్రయాలు ప్రారంభించినప్పటికీ తరుగు పేరుతో తూకంలో అదనపు ధాన్యాన్ని దోచుకుంటున్నారని రైతులకు నష్టం కలిగిస్తున్నారని అన్నారు. బస్తాకు కి.గ్రా.40.600 తూకం వేయాల్సి ఉండగా కి.గ్రా 41.100 గా క్రయాలు జరుపుతున్నారని దీనివల్ల రైతులు చాలా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యాన్ని గ్రేడులుగా విభజించి నాణ్యతను బట్టి ఏ గ్రేడ్ బి గ్రేడ్ గా కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ కొనుగోలుదారులు మాత్రం పూర్తిగా బి గ్రేడ్ ధాన్యంగా సేకరిస్తున్నారని ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేసి ఆదుకోవాలని ఆయన కోరారు. గత ప్రభుత్వంలో చేసిన పొరపాట్లను ఇప్పుడు చేయకుండా ప్రభుత్వం రైతులకు అండగా నిలవాలని అన్నారు.

## నేడు కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం



ప్రజాపక్షం/భువనగిరిరూరల్: కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ సంఘాల కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొనాలని మండల పార్టీ అధ్యక్షుడు ఎలిగినేటి కృష్ణ రెడ్డి పిలుపునిచ్చారు. భువనగిరిలో సోమవారం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని సాయి కన్వెన్షన్ హాల్లో మంగళవారం నిర్వహించే సమావేశానికి అందరు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పులిగిల్ల బాలయ్య, నుచ్చు నాగయ్య, ఎడ్ల శ్రీనివాస్, చుక్క స్వామి, విఠల్, వెంకటేష్, బొల్లేపల్లి అశోక్, చిన్నం శ్రీను, పిట్టల వెంకట్ పాల్గొన్నారు.

## ఎంపిగా కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించుకుంటాం



ప్రజాపక్షం/భువనగిరిరూరల్ : భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం అన్నారు. సోమవారం భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 16వ తేదీన భువనగిరి పట్టణంలో స్థానిక సాయి ఏసీ ఫంక్షన్ హాల్‌లో జరిగే పార్టీ కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలని చెప్పారు. ప్రతి బూతు నుండి పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. అదే విధంగా భువనగిరిలో మన ప్రియతమ నాయకులు శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నేతృత్వంలో ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ప్రతి గ్రామంలో ప్రతి బూతు క్షేత్రస్థాయిలో కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసే విజయ దంక మోగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్, కనకుంట్ల బాబురావు, మండల కార్యదర్శి బొల్లేపల్లి అశోక్, చిన్నం శ్రీనివాస్, కనకుంట్ల కొండలు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మన్‌కు అభినందన

ప్రజాపక్షం/ఆలేరు : సహకార సంఘంలో ఉమ్మడి నల్గొండ జిల్లా రైతాంగానికి సేవలు అందించి జాతీయస్థాయిలో ఉత్తమ డిసిసిబి అవార్డు అందుకున్న గొంగిడి మహేందర్ రెడ్డిని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ సోమవారం అభినందించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత ఉన్నారు.

## కుక్కల దాడిలో జింకకు గాయాలు



**ప్రజాపక్షం/మర్రిగూడ** : మండలంలోని దామెర భీమనపల్లి గ్రామపంచాయతీ రెవిన్యూ పరిధిలోని పొలాలలో సోమవారం ఉదయం కుక్కల దాడిలో జింక గాయాలపాలు కావడంతో అందుబాటులో ఉన్న స్థానికులు జింకను కాపాడి ఫారెస్ట్ సెక్షన్ అధికారి రవీందర్ గౌడ్‌కు సమాచారం అందించటంతో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్ వాచర్స్ పెద్దయ, యాదయ్యల సహాయంతో మర్రిగూడ పశువుల ఆసుపత్రికి తీసుకువచ్చారు. వెంటనే వెటర్నరీ అసిస్టెంట్ ఎల్లేష్ కాలుకు గాయమై బొక్క ఇరగటంతో కట్లు కట్టి ఇంజక్షన్లు ఇచ్చారు. జింకలను కాపాడేందుకు నీటి తొట్లను అక్కడక్కడ ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు. దాహార్తిని తీర్చటానికి పొలాలకు వద్దకు రావటంతో గ్రామాలలోని కుక్కలు వాటిని కొరికి చంపేస్తున్నాయి. జిల్లా ఫారెస్ట్ అధికారులు చొరవ తీసుకొని మూగజీవాలను కుక్కల బారి నుండి కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుచున్నారు.

## ఇంటింటికి బిజెపి కార్యక్రమం

**ప్రజాపక్షం/మర్రిగూడ** : భారతీయ జనతా పార్టీ మండల కేంద్రంలో మహాజన సంపర్క్ అభియాన్ ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ నరేంద్ర మోడీ గారు చేస్తున్న బడుగు బలహీన వర్గాలకు నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారు. ఆ విషయం ప్రజలకు వివరిస్తూ రాబోయే రోజుల్లో బోనగిరి గడ్డమీద డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గెలిపియాలని ప్రజలను సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాత్లావత్ రాజేందర్ నాయక్, పిట్టల శ్రీనివాస్, గ్యార గోపాల్ ,అశోక్ రెడి,. బోయపల్లి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వెంకటయ్య మృతి బాధాకరం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి** : మండల కేంద్రానికి చెందిన ఎంఆర్‌పిఎస్ సినియర్ నాయకులు అంబేద్కర్ వెంకటయ్య మృతి బాధాకరం అని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయిన వెంకటయ్య చికిత్స పొందుతూ ఆదివారం మరణించారు. సోమవారం వెంకటయ్య పార్థివ దేహానికి ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ బహుజన వాదంతో యువకులలో చైతన్యం నింపి యువతను రాజకీయ పరంగా చైతన్య వంతం చేసిన అంబేద్కర్ వెంకటయ్య ఆకస్మిక మరణం మండల ప్రజలకు తీరని లోటు అని అన్నారు. ఆయన వెంట నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎంఏ. సిరాజ్ ఖాన్, మండల అభివృద్ది ప్రధాత దూదిపాల శ్రీధర్‌రెడ్డి, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, ఏవి రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, వస్కుల బక్కులయ్య, అందుగుల లింగయ్య, రవినాయక్ తదితరులు ఉన్నారు.

## మతోన్మాద ఫాసిస్టు నిరంకుశ పాలనకు గోరి కట్టాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిస్టు నిరంకుశ పాలన ప్రజల సమస్యలను పరిష్కరించలేని నరేంద్ర మోడీకి ఈసారి జరిగే పార్లమెంటు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని సిపిఐ ఎంఎల్ రెబల్ స్టార్ పార్టీ జిల్లా కార్యదర్శి జక్కుల నరసింహ, ప్రముఖ న్యాయవాది గుర్రం వెంకట్ రెడ్డి ఆరోపించారు. నల్లగొండ పట్టణం మున్సిపల్ పార్కు ఆవరణలో కమిటీ ఆధ్వర్యంలో నాగపూర్ లో జరిగిన మతోన్మాదం పాసిజంపై జరిగిన జాతీయ సదస్సు డిక్లరేషన్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశంలో ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టి తిరిగి అధికారంలోకి రావడానికి రాముని గుడి పేరుతో ముందుకొస్తున్నారని గత పది సంవత్సరాలుగా మూఢనమ్మకాలను పెంచి పోషిస్తూ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మనువాద మనుధర్మ శాస్త్రం, ఆర్ఎస్ఎస్ బావా జాలాలను ప్రజలపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దేశం కోసం ధర్మం కోసం ప్రజలు కొనుగోలు చేసే 900 రకాల వస్తువులపై విపరీతంగా పనులు పెంచి ప్రజల జేబులు ఖాళీ చేస్తూ దేశంలో 25 కోట్ల మందిని పేదరికం నుండి బయట పడేసామని అబద్ధ ప్రచారాలతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక మతోన్మాద ప్రభుత్వాన్ని ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వనం లింగయ్య, బైరి సత్తయ్య, మెరుగు వసంత కుమార్, జానపాటి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత : ఎంఎల్ఏ



**ప్రజాపక్షం/డిండి** : డిండి మండలం తిప్పల్‌నేని గౌరారం గ్రామంలో నూతనంగా ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయ నిర్మాణం పూర్తి కావడంతో ఆలయ కమిటి ఆధ్వర్యంలో గత వారం రోజులుగా పూజ కంకర్యాలు నిర్వహించారు. సోమవారం వేద పండితులతో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన, యంత్ర ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి భక్తులకు ప్రవచనం వినిపించారు. భారీగా తరలివచ్చిన భక్తులకు ఆలయ కమిటి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ బాలునాయక్ మాట్లాడుతూ ఆలయంలో మిగిలిన నిర్మాణ పనులను పూర్తి చేయడానికి నిధులను కేటాయించనున్నట్లు తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం కృషి చేసిన ఆలయ కమిటిని శాలువాలతో ఎంఎల్‌ఏ బాలునాయక్ సన్మానించారు. అన్ని విధాలుగా ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని బాలునాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు ఎంఎల్‌ఏను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, ఆలయ కమిటి చైర్మన్ దొంతినేని శ్రీలత నర్సింహారావు, మండల అధ్యక్షుల నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, ఏవిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, జిల్లా కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మండల నాయకులు భాస్కర్‌రెడ్డి, దామోదర్‌రావు, శేఖర్‌రెడ్డి, హరికృష్ణ, నాగేశ్వర్‌రావు, విజేందర్‌రెడ్డి, శైలేష్, ఆంజనేయులు, జంగా గిరిష్, శశిదర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాజు, బద్య, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఓటు అడిగే హక్కు లేదు



**ప్రజాపక్షం/చండూరు** : గత పది సంవత్సరాల పరిపాలనలో తెలంగాణను సర్వనాశనం చేసిన బిఆర్ఎస్ , ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలం చెందిన కాంగ్రెస్ పార్టీ లకు తెలంగాణలో ఓటు అడిగే హక్కు లేదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం మనోహర్‌రెడ్డి చండూరు మున్సిపల్ పట్టణంలో పార్టీ నాయకులతో కలిసి భువనగిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం చండూరు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంగిడి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మూడవ సారి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, పార్టీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు సోమ నర్సింహ్మా గుప్తా, ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి నకిరెకంటి లింగస్వామిగౌడ్, బొబ్బల మనోహర్‌రెడ్డి, సముద్రాల వెంకన్న, ఓబిసి మోర్చ జిల్లా కోశాధికారి బోడ ఆంజనేయులు, పార్టీ జిల్లా నాయకులు కాసాల జనార్ధన్‌రెడ్డి, పిన్నింటి నరేందర్‌రెడ్డి, భూతరాజు శ్రీహరి, పర్సనబోయిన శ్రీను, శివర్ల యాదయ్య, బొబబ్ల శివ, గణేష్, రావిరాల శ్రీను, శేఖర్‌గౌడ్, గురుస్వామి, చంద్రశేఖర్,నరేష్,నవీన్, కృష్ణ,శ్రీను, వెంకన్న విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో మరోసారి బిజెపి ప్రభుత్వం



**ప్రజాపక్షం/కోదాద** : దేశంలో మరోసారి రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని, కుటుంబ పార్టీలకు చరమగీతం పాడాలని నల్లగొండ బిజెపి ఎంపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలోని ప్రధాన రహదారిపై, 23వ వార్డులో గడపగడపకు కేంద్ర ప్రభుత్వ పథకాల కరపత్రాలను పంచుతూ రాబోవు ఎన్నికల్లో తమ అమ్యూలమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. అనంతరం వసంతాపురం మాజీ సర్పంచ్ డాకునాయక్‌లతో పాటు వివిధ పార్టీల నాయకులను బిజెపి కండువాలను కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ, సీనియర్ నాయకురాలు నూనె సులోచన, కో కన్వీనర్ బొలిశెట్టి కృష్ణయ్య, వంగవీటి శ్రీను, అక్కిరాజు యశ్వంత్,అంజి యాదవ్, సాతులూరి హనుమంతరావు, యాద రమేష్, పురుషోత్తం, మతిన్, మునగాల శ్రీను, కృష్ణ ప్రసాద్, శ్రీనునాయక్, వెంకటేశ్వర్లు,నరేష్,లక్ష్మ ణ్,లక్ష్మీ , సత్యనారాయణ పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత



**ప్రజాపక్షం/చౌటుప్పల్** : చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు సోమవారం బహుమతులు అందజేశారు. అంజన్న వారియర్స్‌కు మొదటి బహుమతిగా రూ.66789లతో పాటు షీల్డ్, గణపతి బోర్ వెల్స్‌కు ద్వితీయ బహుమతిగా రూ.30వేల తో పాటు షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రిక్కల ఇందిరా సత్తిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాయి రెడ్డి బుచ్చిరెడ్డి, కందగట్ల పద్మారెడ్డి,నాయకులు ఇబ్రహీం, మారగోని కోటి,కొత్త పర్వతాలు, బాల కృష్ణారెడ్డి,జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట** : బీజేపీ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి అభ్యర్థిను గెలిపించాలని యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ అన్నారు. బీజేపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం యాదగిరిగుట్ట మున్సిపల్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ ప్రధానిగా నరేంద్రమోదీ తన పదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడ్డారని, ఎన్నో పథకాలు అమలు చేశారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో భోనగిరి శ్యామ్, బోడ సురేష్, నల్ల వాసుదేవరెడ్డి, శ్రీశైలం, చిత్తర్ల కృష్ణ, గోపాల ప్రవీణ, దొమ్మట నరేష్, కొన్నే ప్రశాంత్, జవహర్, విజయ్, కర్రె శ్యామ్, సుధగని శివ, చైతన్య దొమ్మట బాలు, రంగ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర్‌కు షీల్డ్ బహుకరణ



**ప్రజాపక్షం/ఆలేరు** : ఆలేరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీజాన భాస్కర్‌ను ప్రజల మధ్యలో ఉంటూ సేవలు అందిస్తున్న వారిగా గుర్తించి సోమవారం రిటైర్డ్ ఏసిపి ఆధ్వర్యంలో షీల్డ్ బహుకరించారు. అనంతరం శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్జి రామ నర్సయ్య, డాక్టర్ ప్రభాకర్, ఎండి సలీం, బొమ్మగంటి బాలరాజు, ఎజాస్, పసుపునూరి వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## వలి భాష పేరుతో చలివేంద్రం ఏర్పాటు

**ప్రజాపక్షం/వలిగొండ** : వలిగొండ మండల కేంద్రంలో వలిభాష పేరున హజామ్ కుటుంబ సౌజన్యతో చలివేంద్ర కేంద్రం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా బీసీ సంఘం స్థాయిని యాదగిరి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎండల నేపథ్యంలో ప్రయాణికుల బాటసారుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని బిక్షపతి గౌడ్, గంజి మహేష్, గంజి తిరుమలేష్,మచ్చగిరి, ఫరీద్ గౌస్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతు దీక్షలో పాల్గొన్న బిజెపి కిసాన్ మోర్చ జిల్లా సెక్రటరీ




**ప్రజాపక్షం/భువనగిరిరూరల్** : రైతు సమస్యల పై బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు దీక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ దీక్ష కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చ జిల్లా సెక్రటరీ వల్దాస్ రాజ్ పాల్గొన్నారు.

## నేడు నియోజకవర్గ విస్తృత సమావేశం విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశం నేడు సాయంత్రం 4గంటలకు పట్టణం లోని ఎన్ఎస్పీ క్యాంపు గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సమావేశానికి ముఖ్య అతిధులుగా మంత్రులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా సంఘాల నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## తనిఖీలలో నగదు పట్టివేత



**ప్రజాపక్షం/చండూరు :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట బిఆర్‌సి ఫంక్షన్ హాల్ వద్ద చండూరు ఎస్ఐ సురేష్ కుమార్ తన సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ నిర్వహిస్తుండగా ఇడికూడ గ్రామం నుండి చండూరు కు బైక్‌పై వెళ్తున్న నల్ల అశోక్ వద్ద 2లక్షల ఇరవై వేలు రూపాయలను ఎలాంటి ఆధారాలు లేకుండ తీసుకెళ్లుతున్నందున అట్టి నగదును పట్టుకొని తదుపరి విచారణ నిమిత్తం జిల్లా ట్రెజరీ అఫీస్‌కు కు అప్పగించినట్లు ఎస్ఐ సురేష్ కుమార్ తెలిపారు.

## భక్తుల కోరికలు తీర్చే దేవాలయం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పట్టణంలోని కామేశ్వరరావు కాలనీలో ఉన్న శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో, లక్ష్మి గణపతి, దేవి మాత, ఉమామహేశ్వర స్వామి, దేవాలయాల నిర్మాణ భూమి పూజ మహోత్సవం రామకృష్ణ, సురేంద్ర శర్మల అర్చకుల వేద మంత్రములతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సిహెచ్ మోహన్ మాట్లాడుతూ, భక్తుల కోరికలు తీర్చే దేవాలయంగా వెలిసిలుతున్న ఉమామహేశ్వర స్వామి దేవాలయం నూతన నిర్మాణానికి భక్తులు సహకరించి దాతలు ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వీ రమేష్, కమిటీ గౌరవ సభ్యులు, ఆర్ సత్తయ్య, బ్రహ్మచారి, మల్లయ్య, రామలింగం, కొండ శ్రీను, శశిధర్ రావు, దిలీప్ హరినాథ్, బి రమేష్, అనిల్ కుమార్, ఎం రమేష్ ఈశ్వరయ్య, కౌన్సిలర్ నాగరాజు భక్తులు పాల్గొన్నారు.

# డిండి ప్రాజెక్టు నీటి విడుదల



**ప్రజాపక్షం/డిండి :** వేసవి దృష్ట్యా ప్రజలకు, మూగజీవాలకు నీటి కొరత తీర్చేందుకు డిండి మండలంతో పాటు చందంపేట, నేరేడుగొమ్ము మండలాల్లోని చెరువులు, కుంటలను నింపేందుకు సోమవారం డిండి ప్రాజెక్టు నీటిని డిఈ శ్రీనివాస్, ఏఈ ఫయాజ్‌లు సిబ్బందితో కలిసి నీటిని విడుదల చేశారు. ఎసంగి పంటకు నీటిని ఆయకట్టుకు విడుదల చేయకపోవడంతో ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 2.45 టీఎంసిలుగా, ప్రస్తుతం 1.95 టీఎంసిల నీటిమట్టంతో డిండి ప్రాజెక్టు నీటితో ఎండాకాలం సైతం నిండి ఉండగా ప్రభుత్వం సూచన మేరకు వేసవిలో ప్రజలకు నీటి కొరత లేకుండా ఉండేందుకు ముందస్తుగా జాగ్రత్తగా సోమవారం అధికారులు నీటిని విడుదల చేశారు. డిండి మండలంలోని బాపన్‌కుంట, ఏనేకుంట, కంబాల బండా చెరువులను నింపి అనంతరం చందంపేట, నేరేడుగొమ్ము మండలాలకు నీటిని ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు.

## అవకాశవాద రాజకీయాలను తిప్పి కొట్టాలి



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** తెలంగాణలో అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతున్న కోమటిరెడ్డి సోదరుల తీరును ప్రజలు తిప్పి కొట్టాలని బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు ఉప్పు కృష్ణ అన్నారు. భువనగిరి ఎంపీగా కోమటిరెడ్డి సోదరులు గెలిచి భువనగిరిలో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఐదు సంవత్సరాలు భువనగిరి ఎంపీగా ఉన్నప్పుడు భువనగిరికి ఒక్క ప్రభుత్వ పథకాలైన తీసుకు రాలేదని అన్నారు. అలాగే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భువనగిరి ఎంపీగా ఉంటూ నల్లగొండలో మాత్రమే పర్యటించారు. కానీ ఒక్కనాడు అయినా మునుగోడు నియోజకవర్గములో తిరిగిన దాఖలాలు లేవని అన్నారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రయత్నించింది నిజం కాదా అని నిలదీశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ డంపింగ్ యార్డ్‌ను తొలగించి గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసింది నిజం కాదా ప్రజలు ఆలోచించాలని కోరారు. బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బూర నర్సయ్య స్థానికేతరుడు అయినా కూడా రెండుసార్లు ఎంపీగా కేసీఆర్ అవకాశం కల్పించారని తెలిపారు. ఉద్యమకారుల్లో చాలామందికి అవకాశాలు రాలేదు. కానీ బూరను రెండుసార్లు ఎంపీగా అవకాశం కల్పిస్తే మోసం చేసి పార్టీ మారారని ఆరోపించారు. అవకాశవాద రాజకీయాలకు పాల్పడ్డారని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణ హక్కుల కోసం, తెలంగాణ ప్రజల కోసం పోరాడే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు గడగొట్టి మధు, శ్రీకాంత్, గణేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మిక సమస్యలపై మంత్రికి వినతి



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన చేనేత కార్మికుల సమస్యలపై జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి అమ్మనబోలు గ్రామ ఎంపిటిసి సభ్యుడు కొంపల్లి సైదులు ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. సోమవారం జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని స్థానిక వివేరా హోటల్ లో మర్యాద పూర్వకంగా అమ్మనబోలు చేనేత కార్మికులు కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై మంత్రికి వివరిస్తూ చేనేత త్రిఫ్ట్ పథకం, 40 యారాన్ సబ్సిడీ కొనసాగించాలని, జియో టాక్ కలగిన ప్రతి చేనేత కార్మికునికి అంత్యోదయ కార్డు మంజూరు చేయాలని, అదేవిధంగా ప్రతి కార్మికునికి 75 సంవత్సరాల వరకు చేనేత భీమా వర్తించేలా చేయాలని వినతి పత్రంలో ప్రభుత్వాన్ని కోరారు. చేనేత సమస్యలపై మంత్రి వెంకట్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో అమ్మనబోలు ఎంపిటిసి కొంపల్లి సైదులు,చేనేత ఐక్య వేదిక జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి. వెంకటేశ్వర్లు, కావటి పరుశరాములు, రాపోలు వెంకటేశ్వర్లు, మిడిదొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట అభివృద్ధికి కృషి చేస్తా : సిపిఎం ఎంపి అభ్యర్థి



**ప్రజాపక్షం/ రామన్నపేట :** గత కొంతకాలంగా అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న రామన్నపేటను అధిక నిధులతో అభివృద్ధి చేస్తానని తనను ఆదరించి గెలిపించాలని పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండి.జహంగీర్ ప్రజలను కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు. 50 సంవత్సరాల క్రితం నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రికి శిథిలావస్థకు చేరింది. కనీసం వైద్యులు లేని దుర్భర పరిస్థితి నెలకొందని, మెరుగైన వైద్యం అందక అనేక మంది చనిపోతున్నారని అన్నారు. హామీలు, ఆడంబరాలే తప్పా ఆచరణ లేదన్నారు. ధర్మారెడ్డి, పిలాయిపల్లి కాల్వలు దశాబ్దాలు దాటుతున్నా పాలకులు మారుతున్నా పూర్తి కావడం లేదన్నారు. ఇప్పటికీ రైతులకు కొంతమందికి పరిహారం అందలేదన్నారు. మూసీ కాలుష్యపు కోరల్లో ప్రజల భవితవ్యం చిక్కుకుందన్నారు. పండించే పంట, తినే తండి అత్యంత ప్రమాద రసాయనాలతో నిండి ప్రజలు ప్రాణాంతక రోగాల బారిన పడుతున్నారని అన్నారు. ఇప్పటికీ గ్రామాల్లో రోడ్డు రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. కనీసం గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించే పరిస్థితిలో పాలకులు లేరన్నారు. మూడు దశాబ్ధాలుగా రామన్నపేట ప్రాంత ప్రజల పక్షాన నిలబడి అనేక పోరాటాలు నడిపిన నాకు పార్లమెంట్ సభ్యుడిగా అవకాశం ఇస్తే రామన్నపేట ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ దేవాలయం పునర్నిర్మాణం ప్రారంభం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని పురాతన నల్ల పోచమ్మ దేవాలయ పునర్నిర్మాణ ప్రారంభ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం దేవాలయంలో పునర్నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి అంకురార్పణ చేశారు. ఈ కార్యక్రమంలో, కౌన్సిలర్స్ సామల మల్లారెడ్డి, భోగభానుమతి విష్ణు, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు సీత వెంకటేశం, మాజీ ఎంపీపీ సారా సరస్వతి గౌడ్, బాలయ్య గౌడ్, కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గునిగంటి మల్లేశం గౌడ్, ఉపాధ్యక్షుడు తండ వెంకటేశం గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడ నరసింహ గౌడ్, మాజీ సంఘం అధ్యక్షులు బండి యాదగిరి గౌడ్, మార్కండేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు భోగ చంద్రశేఖర్, కోశాధికారి మంగళపల్లి రాజా రమేష్, బిజెపి టౌన్ అధ్యక్షులు డబ్బి కార్ సాహెష్, ముదిరాజ్ సంఘ జిల్లా నాయకులు శెట్టి శ్రీనివాస్,చెరుకు అంజయ్య, బిక్షపతి, వెంకటేష్, తండా రమేష్ ,మాక్తాల కృష్ణ,వంగూరి రాజు, చెరుకు మల్లేష్ గౌడ్,యువజన సంఘం అధ్యక్షులు ముప్పిడి శ్రీనివాస్,కట్కూరి పాండు వేముల సుమన్, కట్కూరి లింగస్వామి,నరహరి బైరు బిక్షపతి, కొండ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ప్రచారాన్ని ప్రారంభించిన ఆచారి

**ప్రజాపక్షం/డిండి :** మరోసారి మోడీ సర్కార్ రావడం ఖాయం అని ప్రజలందరూ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఓటు వేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. సోమవారం డిండి పట్టణంలో ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం చేసి ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్, ఇసి బార్ ఛార్సో బార్ అనే నినాధాన్ని ప్రజల వద్దకు తీసుకుపోయి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి 400 సీట్లు గెలిచే లక్ష్యంగా పనిచేయాలన్నారు. నల్గొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి నల్గొండ గడ్డపై కమలం జెండా ఎగురవేయాలని అందుకోసం బూత్ స్థాయి నుండి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని కోరారు. దేశం కోసం మోడీ, మోడీ కోసం మనం అనే నినాధంతో పనిచేసి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, డిండి ఎంపిటిసి రాధిక, ఓబిసి మోర్చా అధ్యక్షులు శ్రీను, పట్టణ అధ్యక్షులు రాఘవేంద్ర, బూత్ అధ్యక్షులు సాయి, అమృత్, సురేష్, రేణు, సందీప్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యకాలను తగలబెడుతూ వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/మాడుగుల పల్లి :** మాడుగులపల్లి మండల పరిధిలో చెరువుపల్లి గ్రామంలో రైతు బొల్లం లింగయ్య యాదవ్ (75 ) తనకున్నటువంటి వ్యవసాయ భూమిలో వరి పంట సాగు చేశారు . వరి పంట చేతికి వచ్చిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించారు. ఈ తరుణంలో వ్యవసాయం చేసినటువంటి పొలంలో కొయ్య కాళ్లు ఉండడంతో రైతు పొలంలో ఉన్నటువంటి కోయకాలకు నిప్పు అంటించాడు. వెంటనే మంట ఎండలకు ఒక్కసారిగా అంటుకోవడంతో చుట్టుపక్కల 10 ఎకరాల విస్తీర్ణంలో మంటలు అలుముకున్నాయి. ఆ మంటలకు రైతు పరిగెత్తడంతో మంటలు రైతు శరీరానికి తగలడంతో పరిగెత్తుతూ స్పృహ తప్పి పడిపోయాడు. దీంతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు.

## డెక్కన్ సిమెంట్స్‌లో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు



**ప్రజాపక్షం/పాలకవీడు :** మండలంలోని భవానీపురం డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను సోమవారం సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎన్.శ్రీనివాసరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు ఏర్పడకుండా తీసుకోవాల్సిన ప్రాథమిక జాగ్రత్తలు,పాటించవలసిన ప్రమాణాల గురించి వివరాలరు.సేఫ్టీ ఆఫీసర్ యం.వేణు తన బృందంతో అగ్ని ప్రమాదాల నివారణ, వాటిని ఎదుర్కొనే పద్ధతుల గురించి మాక్‌డ్రిల్ నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్. నాగమల్లేశ్వర రావు,వివిధ శాఖల అధికారులు పిఎస్‌రావు,కళ్యాణ్‌చక్రవర్తి, నర్సింహారెడ్డి, కెవియల్ నర్సింహారావు,గోపాలకృష్ణ,ఎస్. ప్రవీణ్‌కుమార్, యం.డి మస్తాన్, వెంకటేశ్వర్లు, తిరుపతి, రమణ, రమేష్, శ్రీనాథ్, పరిశ్రమ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.